బంగారం వాడకం నిషేధించుదాం

ఉట్నూర్, మార్చి 23: బంజారాలు బంగారాం వాడకాన్ని నిషేధించాలని బీఆర్ఎస్ నాయకుడు, ఆ రాష్ట్ర స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ భరత్ చౌహాన్ అన్నారు. ఆదివారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లోని జగదాంబ ఆలయంలో సమావేశం నిర్వహించారు. బంగారం వలన ధనిక, పేద వర్గాలుగా వీడిపోతున్నామన్నారు. ఆడబిడ్డలకు మూడు తులాలు, మగవాళ్లకు ఒక తులం బంగారం సరిపోతుందన్నారు. అతి త్వరలో జిల్లాలో అన్ని తండాల నాయక్, కార్బరి, డావ్, గేరియా మహారాజ్ జిల్కారిలతో సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. బంజారాల సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకుందామన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ విగ్రహ కమిటీ ఎన్నిక

కడెం, మార్చి 23: నిర్మల్ జిల్లా కడెం మండలంలోని లింగాపూర్ గ్రామంలో ఆదివారం ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా గాజర్ల సద్విలాస్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా రామగిరి రంజిత్, సోమ లక్ష్మణ్‌రెడ్డి, కోశాధికారిగా కుర్ర గంగాధర్ (డజ్జుయాదవ్), ప్రధాన కార్యదర్శిగా బజగోని రంజిత్‌కుమార్, కార్యదర్శిగా మారంపెల్లి వంశీ, ప్రచార కార్యదర్శిగా గైనీ రాజు, సలహాదారులుగా బొద్దుల మారుతి, కుర్ర భరత్‌యాదవ్, కమ్మల స్వామి, బొల్లేశ్, సుతారి రాకేశ్, మాదాసు రాజేందర్, జోరిగల లక్ష్మణ్, బుర్రగడ్డ రాజశేఖర్, బొడ్డుపల్లి శేఖర్, వీడీసీ సభ్యులను ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షుడు సద్విలాస్‌గౌడ్ తెలిపారు.

బీఆర్ఎస్‌తోనే పల్లెల అభివృద్ధి

తాంసి, మార్చి 23 : పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పల్లెల అభివృద్ధి జరిగిందని బీఆర్ఎస్ యువ నాయకుడు కీర్తి అరుణ్ కుమార్ అన్నారు. ఆదివారం ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలం పొన్నారి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి బీఆర్ఎస్ నాయకులు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత పొన్నారి గ్రామాన్ని పదేళ్లలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మాజీవైస్ ఎంపీపీ ముచ్చ రేఖ రఘు, మాజీ సర్పంచ్ అశోక్, మాజీ ఎంపీటీసీ వెంకటరమణ, సొసైటీ డైరెక్టర్ చంద్రన్న, బీఆర్ఎస్ నాయకులు కీర్తి అండె ఆనంద్, లక్ష్మీపతి పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ

పనులు ప్రారంభిస్తున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్

ఇచ్చోడ(సిరికొండ), మార్చి 23: ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని రిమ్మ గ్రామంలో 153 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆదివారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్, ఎస్ఐ శివరాం, మాజీ సర్పంచ్ అనిల్ కుమార్, నాయకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు
వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం.
జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330667-All

EAPCET NEET
ONLINE CRASH COURSE
30 days @ Rs 8888/-
TEST SERIES
5 Grand Tests @ 888/-
50% Discount Today
Call: 8645 322 633
Jatadhara Ed Tech

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, జిహెచ్‌ఎంసి: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677



కుంటలో నుంచి బోరు మోటారు పెట్టి నీటిని తోడుతున్న రైతు

నీరు లేక బీటలు వారుతున్న పొలం

రైతులకు సాగు నీటి కష్టాలు

నిర్మల్ జిల్లా ముథోల్ మండలంలోని గన్నోరా గ్రామానికి చెందిన రైతు తిరుపతి రెడ్డి తనకున్న రెండు ఎకరాల్లో వరి పంట వేశాడు. బోరు బావిలో నీరు ఇంకిపోవడంతో సమీపంలోని కుంటలో నుంచి పంపుసెట్టు వేసి అరకిలో మీటరు పైపుల సహాయంతో పంటకు నీరందిస్తున్నారు. మరికొన్ని చోట్ల నీరు లేకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొంది. రైతులకు దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొవాల్సి వస్తుంది. ఇలా ఎన్నడు కాలేదని రైతులు ఆవేదనను వెల్లబోసుకుంటున్నారు.

-ముథోల్, మార్చి 23

ఆత్మీయ భరోసా అంతేనా..

- మండలానికి ఓ గ్రామానికి ఇచ్చి చేతులు దులుపుకుంటున్న సర్కారు
- తమ పేరు గ్రామసభల్లో చదివిన అందని భరోసా
- నిర్మల్ జిల్లాలో 29,306 మంది లబ్ధిదారుల గుర్తింపు
- పది శాతం అందని భరోసా

దిలావర్‌పూర్ మండలం బన్సపల్లి గ్రామ సభలో ఆత్మీయ భరోసా పథకంపై అధికారులను నిలదీస్తున్న యువకుడు

దిలావర్‌పూర్, మార్చి 23 : కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో విఫలమైంది. రెండు నెలల క్రితం ప్రభుత్వం నాలుగు పథకాలను అట్టహాసంగా ప్రారంభించింది. ఇందులో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు పథకాలకు సర్కారు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండలానికి ఓ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్ట్‌గా కింద ఎంపిక చేసి ఆ గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందించే హామీ పత్రాలు అధికారులు అందజేసి చేతులు దులుపుకున్నారు.

ఎంపిక చేసిన గ్రామానికి పథకాలు

ప్రభుత్వం ఎంపిక చేసిన గ్రామాల్లో మాత్రమే నాలుగు పథకాలను తూతూ మంత్రంగా అమలు చేసి చేతులు దులుపుకుంది. మిగతా గ్రామాల్లో కూడ గ్రామసభలు నిర్వహించి ఆత్మీయ భరోసా పథకానికి ఎంపికైన లబ్ధిదారుల పేర్లను అధికారులు చదివి వినిపించారు. కానీ ఇప్పటికి వారికి ఆత్మీయ భరోసాకు సంబంధించిన రూ.12 వేలు వారి ఖాతాల్లో మాత్రం జమ కాలేదు. నిర్మల్ జిల్లాలో 29,306 మంది లబ్ధిదారులు ఉన్నట్లు అధికారులు గుర్తించి వారి పేర్లను ప్రకటించారు. కానీ ఫైలెట్ గ్రామానికి మాత్రమే ఈ పథకం అమలు చేసి మిగతా గ్రామాలకు మొండి చేయి చూపింది.

దిలావర్‌పూర్ మండలంలో..

దిలావర్‌పూర్ మండలంలోని 12 గ్రామ పంచాయతీల్లో 1505 మంది లబ్ధిదారులను ప్రభుత్వం గుర్తించి వారి పేర్లను అధికారికంగా గ్రామసభల్లో చదివి వినిపించారు. ఒక ఫైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపికైన సాంగ్వీ గ్రామంలో 157 మంది లబ్ధిదారులకు ఆత్మీయ భరోసాను అందించింది. మిగతా 11 గ్రామ పంచాయతీల్లో ఉన్న ఆత్మీయ భరోసా లబ్ధిదారులు తాము ఈ రాష్ట్రంలో లేమా అని ప్రశ్నిస్తున్నారు. పలు గ్రామాల్లోని పేర్లు వచ్చిన లబ్ధిదారులు ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి తమకు ఆత్మీయ భరోసా డబ్బులు రాలేవని అడిగితే వారి నుంచి సరైన సమాధానం రావడం లేదని పలువురు అంటున్నారు.

రైతు ఆత్మీయ భరోసాపై అనేక గ్రామాల్లో నిలదీతలు

ప్రభుత్వం నాలుగు పథకాల కోసం గ్రామ సభలు నిర్వహించినప్పుడు అనేక గ్రామాల్లో ఆత్మీయ భరోసా పథకంపై ప్రజలు అధికారులను నిలదీశారు. ఏ గ్రామసభలో చూసిన భూములు ఉన్న వారి పేర్లు రావడంపై పలువురు అభ్యంతరం వ్యక్తం చేశారు. అర్హులైన వారి పేర్లు లేకుండా అనర్హులకే ఈ పథకాలు వచ్చాయని అధికారులను నిలదీశారు.

గ్రామ సభలో పేరు చదివిండ్రు

మా గ్రామంలో గ్రామ సభ నిర్వహించినప్పుడు ఆత్మీయ భరోసా పథకంలో తన పేరు వచ్చింది. కానీ ఇప్పటి వరకు తనకు బ్యాంకులో డబ్బులు రాలేదు. దాదాపు రెండు నెలలు అవుతుంది. పేరు వచ్చిందని సంబురపడ్డ. పాస్‌పుస్తకం తీసుకెళ్లి బ్యాంకులో చూపిస్తే పైసలు మాత్రం రాలేవు.

-సజ్జు ఆత్మీయ భరోసాలబ్ధిదారుడు, గ్రామం లోలం

నాసిరకంగా సీసీ రోడ్ల నిర్మాణాలు

● ఒరెల ఇసుక వాడకం ● కాంట్రాక్టర్లతో కుమ్మక్కైన అధికారులు ● పర్యవేక్షణ లోపం

నార్నూర్‌లో క్యూరింగ్ నోచుకొని సీసీ రోడ్డు

నార్నూర్, మార్చి 23 : సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ప్రభుత్వ ఆదేశాలు పక్కన పెట్టి కాంట్రాక్టర్లు ఇష్టారీతిన పనులు చేస్తున్నారు. నార్నూర్, గాదిగూడ మండలాల్లోని 48 గ్రామ పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.9కోట్లు కేటాయించింది. కాంట్రాక్టర్లు మంజూరైన గ్రామాల్లో నాణ్యత లోపించకుండా సీసీ రోడ్లు నిర్మించాల్సి ఉండగా..సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణ లోపంతో ఒరెలలోని దుబ్బ నాసిరకం ఇసుకతో నిర్మిస్తున్నారు. కంకర, సిమెంట్ కూడా నామమాత్రంగా వాడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కనీసం సీసీ రోడ్లకు క్యూరింగ్ కూడా చేయడం లేదు. నాణ్యత లోపించి రోడ్డు ఎక్కువ కాలం బలంగా ఉండదని పలువురు వాపోతున్నారు. కనీస నాణ్యత పాటించకుండా పనులు చేస్తున్న పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పలు గ్రామాల్లో వేసిన సీసీ రోడ్లపై రోడ్డు వేస్తూ చేతులు దులుపుకుంటున్నారు. దీంతో కోట్ల రూపాయల ప్రజాధానాన్ని దుర్వినియోగం చేస్తున్న కాంట్రాక్టర్ల పని తీరు కనిపిస్తోంది. అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై నాసిరకం పనులు చేస్తున్నట్లు మండల వాసులు అభిప్రాయ పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి నాణ్యత పాటించిన తర్వాతే బిల్లు చెల్లించాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయంపై పంచాయతీ రాజ్ శాఖ ఏఈఈ మహేందర్‌ను ఫోన్‌లో వివరణ కోరాగా..సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించకుంటే చర్యలు బిల్లుల్లో కోతలు విధిస్తాం. సీసీ రోడ్ల నిర్మాణ పనులు పర్యవేక్షిస్తున్నాం. నిర్మాణంలో నాణ్యమైన ఇసుకను మాత్రమే వాడాలని తెలిపారు.

ముగిసిన తాపీ మేస్త్రీల శిక్షణ

నిర్మల్ చైన్‌గేట్, మార్చి 23 : గృహ నిర్మాణ శాఖ, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో నిర్మల్ ఎన్టీఆర్ స్టేడియంలో జిల్లాలోని పలు మండలాలకు చెందిన తాపీ మేస్త్రీలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం ఆదివారం ముగిసింది. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధిన మోడల్ హౌస్, తక్కువ ఖర్చుతో నాణ్యత ప్రమాణాలతో నిర్మించి ఇవ్వడానికి తగిన మెలకువలను నేర్పించారు. కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ పీడీ కే రాజేశ్వర్, న్యాక్ శిక్షకులు ఎం మహేశ్‌కుమార్, మేస్త్రీలు పాల్గొన్నారు.

ఆర్జీయూకేటీలో యువ ఉత్సవ్ 2025

మాట్లాడుతున్న వీసీ

బాసర, మార్చి 23 : బాసర ఆర్జీయూకేటీలో ఆదివారం యువ ఉత్సవ్ -2025 కార్యక్రమం నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. టెక్‌ఫెస్ట్ 2025లో భాగంగా అంతఃప్రజ్ఞలో భాగంగా యువ ఉత్సవ్ 2025లో భాగంగా మినిమ్టీ ఆఫ్ యూత్ ఆఫైర్స్ అండ్ స్పోర్ట్స్, ఎన్ఎస్ఎస్ ఆర్జీయూకేటీ బాసర సంయుక్తంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వీసీ గోవర్ధన్, ఓఎస్టీ మురళీదర్శన్ పాల్గొని మాట్లాడారు. వివిధ రంగాల్లో భారతదేశ పురోగతిని ప్రదర్శిస్తూనే యువ ఆవిష్కర్తలు, కళాకారులు, నాయకులను ప్రోత్సహించడానికి ప్రయత్నిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ అధికారులు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల సమ్మేళనం

తాంసి, మార్చి 23: ఆదిలాబాద్ జిల్లా తాంసిలోని జడ్పీహెచ్ఎస్ 2002-03లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. నాటి ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు పొచ్చన్న, సంజీవ్, జ్ఞానేశ్వర్, కైలాస్, పూల్‌చంద్ పాల్గొన్నారు.

2002-03 బ్యాచ్ పూర్వ విద్యార్థులు

ఆశ కార్యకర్తల ముందస్తు అరెస్టు

లక్ష్మణచాంద: ఆశకార్యకర్తలను అరెస్టు చేసిన పోలీసు సిబ్బంది

నిర్మల్ చైన్‌గేట్, మార్చి 23 : ప్రభుత్వం ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఈ నెల 24న చలో హైదరాబాద్ కార్యక్రమానికి ఆశ వర్కర్ల యూనియన్ పిలుపునిచ్చింది. పోలీసులు జిల్లాలోని పలు మండలాల్లో ఆదివారం ఉదయం నుంచే ఆశా కార్యకర్తల ఇండ్లలోకి వెళ్లి పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్‌కు తీసుకెళ్తున్నారు. దీంతో ఆయా మండలాల్లో ఆశ కార్యకర్తలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు.

లక్ష్మణచాంద, మార్చి 23: హైదరాబాద్‌లో సోమవారం ఆరోగ్య శాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడికి ఆశకార్యకర్తలకు పిలుపునివ్వడంతో ఆదివారం ముందస్తుగా పోలీసులు అరెస్టు చేశారు. ఆశకార్యకర్తలు ఆడెపు శారద, దొంతుల విజయ, రత్నమాల, వనిత ఉన్నారు.

దిలావర్‌పూర్ మార్చి 23: హైదరాబాద్‌కు వెళ్లుతున్నారనే సమచారంతో ఆశ కార్యకర్తలను ఆదివారం ఉదయం 6 గంటలకు దిలావర్‌పూర్ ఎస్ఐ సందీప్ ఆధ్వర్యంలో పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. మండలంలోని 12 గ్రామ పంచాయతీల్లో ఉన్న16 మంది ఆశ కార్యకర్తలను వారి ఇంటికి వెళ్లి వారిని ముందస్తు అరెస్టు చేశారు.

ఆవులను విక్రయిస్తున్న వ్యక్తులపై కేసు

ఎదులాపురం, మార్చి 23 : విక్రయించడానికి మహారాష్ట్ర నుంచి ఆదిలాబాద్‌కు తీసుకువచ్చిన ఏడు ఆవులు, రెండు లేగ దూడలను స్వాధీనం చేసుకొని గోశాలకు తరలించినట్లు వన్‌టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. ఆదిలాబాద్‌లోని తిర్పెల్లికి చెందిన షేక్ గౌస్ ఆవులను విమల్ గ్యాస్ గోదాము వెనుక కొట్టంలో ఉంచి విక్రయించేయత్నం చేశాడు. ఈ మేరకు నిందితుడిపై కేసు నమోదు చేశామని తెలిపారు. గోవులను ఉంచి విక్రయించడానికి తన పశువుల పాకను అద్దెకు ఇచ్చిన ప్రదీప్‌పై కేసు నమోదు చేశామన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

ఎదులాపురం, మార్చి 23: మావల పోలీసు స్టేషన్ పరిధిలోని దుర్గానగర్ శివారు ప్రాంతంలో పేకాట శిబిరంపై ఆదివారం సాయంత్రం దాడి చేసినట్లు మావల ఎస్ఐ వంగ విష్ణువర్ధన్ తెలిపారు. అక్కడ పేకాటాడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశామన్నారు. వారి వద్ద నుంచి రూ.3,500 నగదు, ఏడు సెల్‌ఫోన్లు, ఏడు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఐదుగురికి గాయాలు

ఇచ్చోడ, మార్చి 23 : ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం..కేశవపట్నం, గుండాల గ్రామాలకు చెందిన అజ్దార్, షౌకత్, కౌసర్ రంజాన్ షాపింగ్ కోసం బైక్‌పై వెళ్తుండగా మేడిగూడ గ్రామ సమీపంలో ఇచ్చోడ వైపు నుంచి వస్తున్న ట్రాక్టర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా స్థానికులు వారిని వెంటనే రిమ్స్‌కు తరలించారు.

భైంసాటౌన్, మార్చి 23 : నిర్మల్ జిల్లా భైంసా మండలంలోని వానల్‌పాడ్ వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. నర్సాపూర్ మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన సాయన్న, చర్లపల్లికి చెందిన రఫీక్ ద్విచక్ర వాహనంపై భైంసా మండలంలోని సుంక్లి గ్రామంలో శుభకార్యానికి వచ్చి తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో బైక్ అదుపుతప్పి పడిపోవడంతో గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న రూరల్ సీఐ నైలు తక్షణమే స్పందించి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం 108లో ఎక్కించి ఏరియా దవాఖానకు తరలించారు.

ఓటు వేయడానికి వేములవాడకు పయనం

ఓటు వేయడానికి వెళ్లిన నాయకులు

ఎదులాపురం, మార్చి 23 : ఓం శివమహేశ్వర మాల జంగం రాష్ట్ర సంఘం కార్యవర్గం కాలపరిమితి ముగియడంతో నూతన కార్యవర్గం ఎన్నిక కోసం ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేశారు. అధ్యక్ష, కార్యదర్శి పదవుల కోసం పలువురు పోటాపోటీగా నామినేషన్ వేశారు. ఈ రాష్ట్ర ఎన్నికలు ఆదివారం వేములవాడలో నిర్వహించగా బ్యాలెట్ ప్రక్రియ ద్వారా సజావుగా సాగింది. ఈ నేపథ్యంలో ఆదిలాబాద్ నుంచి సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గాజరి వినోద్, దేవల్ల శంకరయ్యతో పాటు 16 మంది సభ్యులు ఓటేయడానికి ప్రత్యేక వాహనంలో వేములవాడకు పయనమయ్యారు. అనంతరం అక్కడ ఆధార్ కార్డుతో లైన్‌లో నిల్చోని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కార్యక్రమంలో సంఘం కోశాధికారి గాజరి సంతోష్, సభ్యులు దేవళ్ల రాజమల్లు, మాదం మల్లయ్య, దేవుళ్ల మల్లికార్జున్, గణపురం అశోక్, మాటూరి లస్మయ్య, మేకల శివకుమార్, రాజలింగం, అలుగురు జ్ఞానేశ్వర్, దేవళ్ల వెంకటేశ్, గాజరి గంగాధర్, మాదం గంగాధర్, ముద్దుల సుదర్శన్, ప్రభుస్వామి, సన్నదాన్, గంగయ్య పాల్గొన్నారు.

బుద్ధ విహార్ ముక్తి ఉద్యమాన్ని మరింత బలపర్చాలి

ఎదులాపురం, మార్చి 23 : సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో మహాబోధి బుద్ధ విహార్ ముక్తి ఉద్యమాన్ని మరింత బలపర్చాలని సంస్థ జిల్లా సంఘటకుడు రమకాంత్ కాంబ్లే అన్నారు. ఆదివారం ఆదిలాబాద్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీహార్ రాష్ట్రంలోని బోధ్‌గయా జిల్లాలో ఉన్న మహాబోధి బుద్ధవిహార్ స్వాతంత్ర్యం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మే నెలలో బుద్ధ పూర్ణిమ రోజున ఆదిలాబాద్ నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు, పురుషులు బీహార్‌కు వెళ్లి ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. సమావేశంలో సమతా సైనిక్ దళ్ కేంద్ర కార్యదర్శి రవిచంద్ర జాబాడే, తెలంగాణ ప్రచారకుడు విశ్వ భూషణ్ వాఘ్మారే, శిక్షణాధికారి సత్యపాల్ వాఘ్మారే, విశాల్ కలంకార్, జైపాల్ భలేరావ్, ధనశ్రీ, మైత్రి సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యవాన్ చిక్కటే, తుకారాం జీవనే, అరుణ్ జాదవ్, నాయకులు గణేశ్ మేకానే, మాతా రమాయి అంబేద్కర్ సంఘం నాయకులు దయశీల హుకే, పుష్పలత జాడే, సీమా వకోడే పాల్గొన్నారు.

రూ. 2 లక్షల రుణమాఫీ చేశామని ప్రకటించడం సరికాదు

ఎదులాపురం, మార్చి 23 : రాష్ట్రంలో పూర్తిస్థాయిలో రూ.2 లక్షల రుణమాఫీ చేశామని బడ్జెట్ సమావేశాల్లో వ్యవసాయ శాఖ మంత్రి ప్రకటించడం సరికాదని, 50 శాతం రైతులకు కూడా రుణమాఫీ కాలేదని అఖిల పక్ష రైతు సంఘం అధ్యక్షుడు బండి దత్తాత్రి అన్నారు. ఆదివారం ఆదిలాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. రైతు రుణమాఫీ 50 శాతం మందికి చేసి అందరికీ చేశామని ప్రకటనలు చేయడం సరికాదన్నారు. ప్రభుత్వం హామీలను విస్మరిస్తున్న కారణంగా నమ్మకం లేక రుణాలు తీసుకున్న రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ఆత్మహత్యలు నివారించాలంటే ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయడంతో పాటు రైతు భరోసాను వారి ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతుల పక్షాన తాము ఉద్యమిస్తామని స్పష్టం చేశారు.

అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటు

నిర్మల్ చైన్‌గేట్, మార్చి 23 : ఆశ కార్యకర్తలు తమ సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 24న చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునివ్వగా ప్రభుత్వం వారిని ముందస్తు అరెస్టు చేయడం సిగ్గుచేటని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేశ్ అన్నారు. ప్రజాపాలన అని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలని చూడకుండా ఆశ కార్యకర్తలను అక్రమ అరెస్టు చేయడం సబబు కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కార్మికులకు కనీసవేతనం అమలు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి నిలబెట్టుకోలేదన్నారు. నిర్మల్ జిల్లాలో ఆశ కార్యకర్తలను ముందస్తు అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. పోలీసు వ్యవస్థ ఈ ప్రభుత్వానికి అనుకూలంగా పని చేస్తుందన్నారు. ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశ కార్యకర్తలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు ప్రకటించాలని, రూ.50 లక్షలు ఇన్సూరెన్స్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు.

ఏఎంసీ మాజీ చైర్మన్ మృతి

వెంకట్‌రావ్ (ఫైల్)

ఇంద్రవెల్లి, మార్చి 23 : ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సోమాసే వెంకట్‌రావ్ (75) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన గత కొద్ది కాలంగా దవాఖానలో చికిత్స తీసుకొని అనారోగ్యంతో ఇంటివద్దే ఉంటున్నాడు. ఆరోగ్యం విషమించడంతో మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఇక్కడ ఏఎంసీ చైర్మన్ ముఖడే ఉత్తమ్, నాయకులు మీర్జా యాకూబ్ బేగ్, మసూద్, గ్రామ పటేల్ మారుతి డొంగ్రే ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

బోథ్, మార్చి 23: ఆదిలాబాద్ జిల్లా సొనాల మండలంలోని పార్డి(బీ) గ్రామంలో రూ.3 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణానికి ఆదివారం గ్రామస్తులు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ పటేల్ తొడసం బండు, సార్‌మేడి లక్ష్మణ్, ఆత్రం గంగారాం, కారో బార్ కైలాస్, జుగ్నాక్ జంగు పటేల్ పాల్గొన్నారు.

భీంపూర్, మార్చి 23 : భీంపూర్ మండలం అర్లి(టీ)లో రూ.4 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణానికి ఆదివారం నాయకులు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు నితిన్, రాకేశ్, కామన్ వార్ అశోక్, సంజీవ్‌రెడ్డి, అంకం అశోక్, భోజన్న, నందు, గజానన్, ఉల్లాస్‌రావు దేశ్‌ముఖ్ , విఠల్, నవీన్ పాల్గొన్నారు.

పశువైద్య శాల భవనం ప్రారంభం

ఖైంసా, మార్చి, 23 : నిర్మల్ జిల్లా ఖైంసాలోని కిసాన్ గల్లీలో రూ.25లక్షలతో నిర్మించిన పశువైద్య శాల భవనాన్ని ఆదివారం ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గంగాధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, నాయకులు, జిల్లా పశువైద్యాధికారి బాలిక్, పశువైద్యాధికారి విఠల్, తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులు సంక్రమిస్తే నిర్లక్ష్యం చేయవద్దు

పెంబి, మార్చి 23: వ్యాధులు సంక్రమిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని ఎఫ్ఆర్వో రమేశ్‌రావు అన్నారు. ఆదివారం నిర్మల్ జిల్లా పెంబిలో ప్రపంచ అటవీ దినోత్సవ వేడుకల సందర్భంగా అటవీ శాఖ అధ్వర్యంలో లలిత మల్టీ స్పెషాల్టీ దవాఖాన సౌజన్యంతో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. 200 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లలిత మల్టీ స్పెషాల్టీ దవాఖాన సిబ్బంది మహేశ్ బాబు, శ్వేత, డీఆర్వో ప్రతాప్ నాయక్, ఎఫ్